క్లుప్తంగా

వెంకటేశ్వరుని సన్నిధిలో అన్న కూటోత్సవం


అన్న సమారాధనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి మందిరంలో స్వామివారి 12వ వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అన్న కూటోత్సవం ఘనంగా నిర్వహించారు. మందిర అధ్యక్ష, కార్యదర్శులు కంతేటి వెంకటరాజు, కుక్కల బాల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు పాణింగిపల్లి శ్రీనివాసాచార్యులు స్వామివారికి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్న సమారాధనను ప్రారంభించారు. సుమారు 4 వేల మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, వైసీపీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, కొట్టి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్ పై శిక్షణ


కాళ్లలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎపిసి శ్యాంసుందర్

కాళ్ల: ప్రభుత్వం అందించే శిక్షణను తీసుకుని ప్రధానోపాధ్యాయులు తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సమగ్రశిక్ష అసిస్టెంట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్(ఎపిసి) పి.శ్యాంసుందర్ అన్నారు. కాళ్ల మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులకు సోషల్ ఆడిట్ మూల్యాంకనంపై ఒకరోజు శిక్షణా కార్యమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ రామకోటేశ్వరరావు, ఏఎండి ఎం.కె. శ్రీమన్నారాయణ, ఎంఈఓ ఎ.రవీంద్ర, మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గూగుల్ యాప్‌పై రెండు రోజుల శిక్షణ


విద్యార్థులకు గూగుల్ యాప్ వినియోగంపై శిక్షణ ఇస్తున్న దృశ్యం

ఆకివీడు: గూగుల్ సంస్థ అందిస్తున్న వివిధ టూల్స్ వినియోగంపై విద్యార్థుల్లో అవగాహన పెరగాలని మండలంలోని దుంపగడప గ్రామంలోని వీవీ.గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే.సుజాత పిలుపునిచ్చారు. కళాశాల ఆవరణలో రెండు రోజుల శిక్షణలో భాగంగా శుక్రవారం శిక్షణను ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ జీ మెయిల్ వాడేటప్పుడు గూగుల్ సెట్టింగ్స్‌లో సెక్యూరిటీలో రెండు అంచెల ధృవీకరణను పాటిస్తే, తమ ఈ మెయిల్‌ను ఎవరూ హ్యాక్ చేయలేరన్నారు. ఎవరైనా హ్యాక్ చేస్తుంటే మొబైల్‌కి నోటిఫికేషన్ వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేటి నుంచి కాళ్లలో అమ్మవార్ల జాతర


కాళ్లలో వేంచేసియున్న మహంకాళమ్మ

కాళ్ల: మండల కేంద్రమైన కాళ్ల గ్రామంలో వేంచేసియున్న గ్రామదేవతలు మహంకాళమ్మ, వెంకమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవ వేడుకలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయని ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఏప్రిల్ 22 శనివారం నుంచి 30వ తేదీ ఆదివారం వరకు అంగరంగ వైభవంగా జాతర మహోత్సవాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. 23వ తేదీ సోమవారం అమ్మవార్లకు బాణాసంచా కాల్పుల నడుమ పెదపాపాయమ్మ చెరువులో తెప్పోత్సవం నిర్వహిస్తామని, అదేవిధంగా 25వ తేదీ బుధవారం అమ్మవార్లను మేళతాళాలతో విచిత్ర వేషధారణలు గరగనృత్యాలతో గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆగి ఉన్న లారీని ఢీకొని ఇద్దరికి గాయాలు

ఆకివీడు: మండలంలోని కేజీ రహదారిలో కోళ్లపర్రు వంతెన వద్ద శుక్రవారం రాత్రి ఆగి ఉన్న మినీ లారీని మోటారు సైకిలిస్టు ఢీ కొట్టడంతో మోటారు సైకిల్‌పై వెళ్లుతున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వలంటీర్ల వ్యవస్థతో సమాజంలో మార్పు

ఎమ్మెల్యే శ్రీనివాస్


భీమవరంలో నూతన వలంటీర్లకు నియామకపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

సాక్షి, భీమవరం: వలంటీర్ల వ్యవస్థ ద్వారా సమాజంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని అందువల్ల వలంటర్లుగా ఎంపికైన వారు ఎంతో బాధ్యతగా, సేవా భావంతో పనిచేసి ప్రజల్లో గుర్తింపు పొందాలని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో నూతనంగా వలంటీర్లగా ఎంపికైన 42 మందికి శుక్రవారం క్యాంప్ కార్యాలయం వద్ద శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రజల ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాల అందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. పట్టణాలు, గ్రామాల్లో ప్రతి 50 కుటుంబాలకు ఒక వలంటీర్‌ను నియమించి వారి ద్వారా మేలు జరిగే విధంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ఇంటి ముంగిటకే అందడంతోపాటు ప్రజలకు అవసరమైన ధృవీకరణ పత్రాల వంటి వాటి కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ రోజులు తరబడి తిరగాల్సినవసరం లేకుండా వలంటీర్లే ప్రజలకు సేవలందిస్తారన్నారు. వలంటీర్లు ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను ఉద్యోగంగా పరిగణించకుండా సేవా భావంతో పనిచేయాలన్నారు. ప్రజాసేవలో నిమగ్నమైన అనేక మంది వలంటీర్లు ఉన్నత శిఖరాలను అధిరోహించారని ఎమ్మెల్యే శ్రీనివాస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గానాగ మల్లేశ్వరరావు(బాబు), ఎంపీపీ పేరిచర్ల విజయ నర్సింహారాజు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు చెల్లబోయిన సూర్యప్రకాష్, గంటా సుందర్ కుమార్, పాలపర్తి జోనా, జంగం మాణిక్యాలరావు, పేరిచర్ల సత్యనారాయణ రాజు, మోటుపల్లి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లస్థలా పట్టాలు పంపిణీ..

వీరవాసరం మండలం నందమూరుగరువు గ్రామానికి చెందిన పేదలకు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలందరిక సొంతింటి కల నెరవేర్చడానికి ముఖ్యమంత్రి జగన్ పెద్ద ఎత్తున ఇళ్లస్థలాలు ఇస్తున్నారన్నారు. అర్హతకలిగిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం మంజూరు చేయడంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఉచితంగా అందించడమేగాక రూ. 35 వేలు బ్యాంకు రుణం ఇప్పించే విధంగా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులు వేగంగా ఇళ్ల నిర్మించుకుని సొంతింటి కలను నిజం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరవాసరం తహసిల్దార్ ఎం సుందర్రాజు, హౌసింగ్ ఈఈ బి వెంకటరమణ, సర్పంచ్ మేకల వెంకట చలపతిరావు, నక్కెళ్ళ అప్పారావు, ముద్రగళ్ల ఏసురాజు, రాజనాల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలతో పేదల ఇంట వెలుగులు

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహ రాజు
- కుముదవల్లిలో గడపగడపకూ మన ప్రభుత్వం


కుముదవల్లిలో లబ్ధిదారులకు బ్రోచర్లను అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు

పాలకోడేరు: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రతి ఇంటా వెలుగులు వచ్చాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహ రాజు అన్నారు. శుక్రవారం ఆయన కుముదవల్లిలో రెండోరోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. అనంతరం అయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వల్ల లబ్ధి పొందిన వారందరూ ఎదురొచ్చి మరీ స్వాగతం చెబుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు లబ్ధి పొందిన పథకాలు వల్ల ఆనందంగా ఉన్నామని సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ సీఎం జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. గత టిడిపి ప్రభుత్వంలో ఏనాడు ఇంత అభివృద్ధి జరగలేదని నేరుగా వ్యక్తి ఖాతాలో డబ్బులు జమ చేయలేదని ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడం జరిగిందన్నారు. ఎవరికైనా అనారోగ్యం చేస్తే వైద్యం అందించే విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం ముందుందన్నారు. అమ్మఒడి, ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు, విద్యా దీవెన వసతి దీవెన, కాపు నేస్తం, 45 ఏళ్లు నిండిన మహిళలకు చేయూత వంటి పథకాలతో మహిళలను అన్ని విధాలా ఆదుకుంటున్నారని తెలిపారు. ఇన్ని పథకాలు అందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, సర్పంచ్ భూపతి రాజు వంశీకృష్ణంరాజు, భూపతి రాజు రవికుమార్ రాజు, భూపతి రాజు జగన్నాథరాజు, అంగరాజు సత్తి బాబు, చేకూరి నరేంద్ర రాజు గుండు నాగేశ్వరరావు, గుమ్మళ్ళ మోషే, ఉప సర్పంచ్ వడ్లమూడి బాబ్జి, తంగేళ్ల నరసింహాస్వామి, తొమ్మిదేళ్ల సుబ్రమణ్యం, మంచిన నరేష్, పిట్ల శ్రీనివాస్, బడుగు సత్యానందం, బొడ్డు యేసు రత్నం, ఆకుల దానయ్య, వాసా సుబ్రహ్మణ్యం, దెందుకూరి వెంకట రాజు, శివకోడు హనుమంతరావు, గరగపర్రు అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో ఆకివీడును నడిపిద్దాం


ఆకివీడులో రంజాన్ సందర్భంగా ముస్లిం కౌన్సిలర్లను సత్కరిస్తున్న దృశ్యం

ఆకివీడు: అభివృద్ధి పథకంలో ఆకివీడు నగర పంచాయతీని నడిపించేందుకు కౌన్సిల్ సభ్యులు సమైక్యంగా కృషి చేద్దామని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి పిలుపునిచ్చారు. స్థానిక కౌన్సిల్ సమావేశపు హాల్‌లో శుక్రవారం సర్వ సభ్య సమావేశం చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వార్డుల్లో సమస్యల్ని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించుకుందామని తెలిపారు. మంచినీరు, శానిటేషన్‌కు అధిక ప్రాధాన్యతనిద్దామన్నారు. సమావేశంలో కౌన్సిల్ సభ్యులు నిమ్మల నాగేశ్వరరావు(నాగు) మాట్లాడుతూ ఇంటి పన్నుకు సంబంధించి యజమాని పేరు మార్పుకోసం చేసుకున్న దరఖాస్తులు పరిష్కారం కావడం లేదన్నారు. పట్టణంలో దోమల బెడద తీవ్రంగా ఉందని కౌన్సిలర్‌లు గేదల అప్పారావు, శ్యామల తదితరులు సూచించారు. పారిశుద్ధ్యం తొలగింపులో ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. మంచినీటి సమస్య, వీధిలైట్ల సమస్యల్ని వార్డు కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం అజెండాల్లోని పలు అంశాల్ని సమావేశం ఆమోదించింది. జేసీబీ మిషన్ ద్వారా డ్రైయినేజీల్లో మురుగు తొలగింపుకు తక్కువ కొటేషన్ దారులను ఆమోదించారు. ఇటీవల పారిశుద్ధ్య పనులకు కొనుగోలు చేసిన మూడు ట్రాక్టర్లకు ట్రక్కులు కొనుగోలుకు టెండర్లు పిలవగా కాంట్రాక్టర్లు ముందుకురాలేదని, దీంతో అద్దె ప్రాతిపదికన ట్రక్కులు ఏర్పాటుకు కొటేషన్లు పిలవగా తక్కువ కొటేషన్ వేసిన కాంట్రాక్టర్‌కు అద్దె ట్రక్కుల ఏర్పాటుకు అనుమతిస్తూ సమావేశం తీర్మానం చేసింది. అజెండాలోని ఇతర అంశాల్ని ఆమోదించారు. సమావేశంలో వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు, ఇన్‌చార్జి కమిషనర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంలకు శిక్షణ

సాక్షి, భీమవరం: భీమవరం రూరల్, అర్బన్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు పట్టణంలోని లూథరన్ హైస్కూల్లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సమగ్ర శిక్ష ఏపీసీ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ పాఠశాలల పరిధిలోని పీసీ సభ్యులను, తల్లిదండ్రులు, గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. స్కూల్ పెర్‌ఫార్మెన్స్ ఎవాల్యుయేషన్ టూల్ యాప్‌లో వివిధ ప్రశ్నలకు పాఠశాల స్థితిగతుల ఆధారంగా సమాచారం పొందుపర్చాలన్నారు. తద్వారా పాఠశాల ఏఏ అంశాలలో వెనుకబడి ఉందో తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పి.రమణరావు ఎంఈఓ బి.వినాయకుడు, ఏఎంఓ శ్రీమన్నారాయణ, సీఎంఓ రామకోటేశ్వరరావు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

దాడిపై కేసు నమోదు

పాలకోడేరు: పాత గొడవలు పురస్కరించుకుని తనపై సాహిత్ మరో ఇద్దరు కలిసి తనపై దాడి చేశారని వేంద్ర గ్రామానికి చెందిన మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు. తలపై గాయం కావడంతో ఆసుపత్రిలో చేరడంతో ఆడుపత్రి వర్గాలు నుంచి సమాచారం అందిందని అన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

సాక్షి, భీమవరం: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ అన్నారు. భీమవరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మాలమహానాడు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. నేడు చదువుకోవడానికి ప్రభుత్వం అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ చదును నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతలో మార్పు కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పుష్పరాజ్ కోరారు. అనంతరం మాలమహానాడు భీమవరం పట్టణ అధ్యక్షుడిగా చీర సాయికుమార్, జొన్నలగరువు గ్రామ కార్యదర్శులుగా దారం రాజశేఖర్, కాటిక రమేష్ లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సంధి జయరాజు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నేతల సువర్ణ రాజు, కోలాటి ప్రసాదరావు, మానుకొండ కిరణ్, పిట్టా వినోద్ కుమార్, చిగురుపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

ఆకివీడు: క్రీడలతో మానసిక ఉల్లాసం సాధ్యపడుతుందని ముస్లిం సంక్షేమ సంఘ కార్యదర్శి, డాక్టర్ బిలాల్ తెలిపారు. రంజాన్ మాసంలో యువత ఉత్సాహంగా ఉండేందుకు ఈ క్రికెట్ పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రికెట్ పోటీల్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో నాలుగు జట్లు పాల్గొనగా అర్షద్ లెవెన్స్ విజేత కాగా, రన్నర్‌గా ఎహతాష్ లెవెన్స్ జట్టు నిలిచింది. మ్యాన్ ఆఫ ద మ్యాచ్ సిరీస్‌కు మొహ్మద్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు.

సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తా

విస్సాకోడేరు సొసైటీ చైర్మన్‌గా జోషి

పాలకోడేరు: విస్సాకోడేరు సొసైటీ త్రిసభ్యసభ్య కమిటీ చైర్మన్‌గా మాజీ ఎంపీటీసీ గెడ్డం జోషి నియమితులయ్యారు.అలాగే సభ్యులుగా సొసైటీ మాజీ చైర్మన్ సామంతపూడి మార్రాజు (బాబు), చేబోలు బాలాజీ, మరి కొంతమంది డైరెక్టర్లగా నియమితులయ్యారు. దీనిలో భాగంగా శుక్రవారం జోషి సొసైటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జోషి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి చైర్మన్‌గా ఎన్నుకున్న అందరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సొసైటీకి అభివృద్ధితో పాటు రైతులకు మరిన్ని సేవలు అందజేస్తానని చెప్పారు. వైసీపీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి ప్రతిఫలం దక్కుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ కల్పించిన రిజర్వేషన్లలో సొసైటీ చైర్మన్ గా పదవి దక్కడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు బొల్లం గాంధీ, పెదపూడి లక్ష్మీపతి, మాజీ ఎంపిటిసి కొండపల్లి శ్రీనివాస్ , పంచాయితీ పాలకవర్గం సభ్యులు చుండూరి అంజిబాబు, చందు, తుల చంద్రావు , మండల సచివాలయాల కన్వీనర్ పాల రాధాకృష్ణ, వైసీపీ నాయకులు చేకూరి రాజా నరేంద్ర కుమార్, కొత్తపల్లి కాశి విశ్వనాథరాజు, పేరిచర్ల కనకరాజు, నడింపల్లి రామకృష్ణంరాజు(బ్యాంక్ బుజ్జి),బుంగ రమణబాబు, బొక్క రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

సాక్షి, భీమవరం: జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని భీమవరం ఒకటవ అధనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ పవన్‌కుమార్ అన్నారు. మే 13వ తేదిన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించిన పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని కక్షిదారులకు లోక్ అదాలత్ ఉపయోగాలు తెలియజేయాలన్నారు. కేసుకు సంబంధించిన ఉభయ పార్టీలను సమన్వయ పర్చి ఇరుపక్షాలకు సమన్యాయం పొందేలా ప్రయత్నించి ఆయా కోర్టులలో ఉన్న పెండింగ్ కేసులు తగ్గే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ అధనపు జూనియర్ సివిల్ జడ్జి డి ధనరాజు, భీమవరం రూరల్, ఆకివీడు సీఐలు సీహెచ్ నాగప్రసాద్, ఎం గీతా రామకృష్ణ, పాలకోడేరు, ఆకివీడు, కాళ్ళ, వీరవాసరం, భీమవరం రూరల్ సబ్ఇన్‌స్పెక్టర్స్, కోర్టు రిప్రజెంటేటివ్‌లు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సుపరిపాలన


వీరవాసరంలో ప్రభుత్వ పథకాలను ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సాక్షి, భీమవరం: ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌లకు ప్రజలంతా అండగా నిలవాలని రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగురాజు అన్నారు. పట్టణంలోని 36వ వార్డులో శుక్రవారం నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వార్డులో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మూడవ పట్టణ వైఎస్సార్‌సీపీ జేసీఎస్ కన్వీనర్ గాదిరాజు సుబ్రహ్మణ్యంరాజు(తాతరాజు) సచివాలయ కన్వీనర్లు సంబ్రాణి నరేష్, నాగలక్ష్మి, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరం: జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాలను మండల వ్యాప్తంగా శుక్రవారం 15వరోజు అత్యంత వేడుకగా ఆయా గ్రామాల్లో ప్రారంభించారు. గ్రామ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు, అభిమానులు ఆధ్వర్యంలో కోలాహలంగా వాడవాడల కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల నిత్యం స్పందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అంతా బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జే సి ఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును వేగవంతం చేస్తాం

ఆకివీడు: ధాన్యం కొనుగోలును మండలంలో వేగవంతం చేస్తామని తహసీల్దార్ ఎస్.వెంకటేశ్వర్లు చెప్పారు. మండలంలోని సిద్ధాపురం ధాన్యం కొనుగోలు కేంద్రంకు సంబంధించి ధాన్యం కాటా వేసేందుకు నందమిల్లిపాడులోని ప్రైవేటు గొడౌన్ వేబ్రిడ్జిని అధికారికంగా తీసుకున్నామన్నారు. ధాన్యంకాటాను తహసీల్దార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రబీ మాసూళ్లు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. రైతులు యంత్రాలతో మాసూళ్లు వేగవంతం చేయడంతో ధాన్యంలో నెంబు లేకుండా చూసుకోవాలన్నారు. కోసిన రెండు మూడు రోజులు ధాన్యంను ఆరబెట్టిన అనంతరం కొనుగోలు కేంద్రాలకు శాంపిల్స్ తీసుకురావాలని సూచించారు. త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ మాట్లాడుతూ రైతులు తేమ శాతం సరిపడే ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ ప్రియాంక, ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీకర్, టెక్నికల్ అసిస్టెంట్‌లు, రైతులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

భీమవరం అర్బన్: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మండల వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దాళ్వా మాసూళ్లు ప్రారంభమయ్యాయని ఈ ఏడాది వాతావరణం అనుకూలించడంతో పంట ఆశాజనకంగా పండిందన్నారు. వ్యవసాయాధిరిత గ్రామాలైన దిరుసుమర్రు, యనమదుర్రు, తాడేరు, బేతపూడి, తుందుర్రు, కొవ్వాడ అన్నవరం, రాయలం, చినఅమిరం, నరసింహపురం తదితర 12 గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పాలకొల్లు బ్రాంచ్, హరిప్రియ మాన్షన్, బ్యాంక్ వీధి, రంగమన్నార్ పేట, పాలకొల్లు, ప॥గో॥జిల్లా, ఆంధ్ర-534260
ఫోన్ : 08814-224482, Email : palakkol@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన రూల్ 8 (1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పాలకొల్లు** బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు **తేది.04-05-2022** వ **డిమాండ్ నోటీసు జారీ చేయటమైనది. ఋణగ్రహీతలు/హామీదారులు : శ్రీ కొంతం రామ వెంకట సూర్యనారాయణ (ఋణగ్రహీత) మరియు శ్రీమతి గుదాల మంగతాయారు (హామీదారు)** వారిని నోటీసులో తెలియజేయబడిన **రూ.46,79,716.01** పై **(అక్షరాలా నలభై ఆరు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఏడు వందల పదహారు రూపాయల ఒక్క పైసా మాత్రమే)** వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవల్సినదిగా కోరడమైనది.

ఋణగ్రహీత సదరు మొత్తమును తిరిగి చెల్లించక విఫలమైనందున సదరు 8వ రూల్‌తో చదవబడే సదరు చట్టంలో సెక్షన్ 13(4) క్రింద దిగువ సంతకందారు తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని **17.04.2023** తేదీన స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయటమైనది.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీత/హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైననూ **రూ.46,79,716.01** పై మరియు దానిపై వడ్డీ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పాలకొల్లు బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

భీమవరం, భీమవరం మున్సిపాలిటీ పరిధి, గునుపూడి, మారుతి నగర్, ఆర్‌ఎస్ నెం.216లో ప్లాటు నెం.9 నందు ఉన్న 302 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి శ్రీ కొంతం వెంకట సూర్యనారాయణ గారి పేరున ఉన్నది.

ఆస్తి యొక్క హద్దులు : తూర్పు : ప్లాటు నెం.15లో స్థలం, దక్షిణం : ప్లాటు నెం.10లోని టి. త్రినాథ్ గారి స్థలం, పడమర : 33 అడుగుల లేఅవుట్ రోడ్, ఉత్తరం : ప్లాటు నెం.8లోని టి.సి వెంకటేశ్వర రావు గారి స్థలం.

తేది : 17.04.2023
ప్రదేశం : పాలకొల్లు

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా